క్లుప్తంగా

శ్రీపీఠంలో ఘనంగా సరస్వతీ పూజ



శ్రీపీఠంలో సరస్వతి పూజలో పాల్గొన్న విద్యార్థులు

కాకినాడ రూరల్: వసంత పంచమి సందర్భంగా కాకినాడ శ్రీపీఠంలో సరస్వతి పూజ గురువారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు విద్యార్థులతో సరస్వతి పూజలను ఆలయ అర్చకుడు సాయి నిర్వహించారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

బోట్‌క్లబ్: విద్యార్థులు అన్ని రంగాల్లోను రాణించాలని దేవాదాయశాఖ డిప్యూటీ కమిషనర్ మేడేపల్లి విజయరాజు అన్నారు. స్థానిక శాలిపేటలోని పైండా సత్తిరాజు మున్సిపల్ గరల్స్ హైస్కూల్‌లో జాతీయ జెండా ఆవిష్కరించారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి, స్వీట్లు పంపిణీ చేశారు. జిల్లా దేవదాయశాఖాధికారి పులి నారాయణమూర్తి, విడోస్ హోం ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ పైండా రామకృష్ణారావు, పాఠశాల హెచ్‌ఎం సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

విద్యతోనే గిరిజనాభివృద్ధి



థింసా నృత్యం చేస్తున్న విద్యార్థినులు

కాకినాడ రూరల్: ఆజాది కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా తిమ్మాపురం గ్రామం అచ్చంపేట జంక్షన్ వద్ద నన్నయ వర్సిటీ ఎంఎస్ఎన్ పీజీ సెంటరులో గురువారం గిరిజన వీరుల స్మారక సదస్సు నిర్వహించారు. ఆంధ్ర ఆదివాసి కళ్యాణ ఆశ్రమం సహకారంతో ఏర్పాటు చేసిన ఈ సదస్సులో భారత స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న గిరిజన వీరులను స్మరించుకుంచుకున్నారు. ప్రిన్సిపాల్ కమలకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్టీ కమిషన్ సభ్యుడు వదిత్య శంకర్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు థింసా నృత్యం చేశారు. వదిత్య శంకర్ నాయక్ మాట్లాడుతూ విద్య ద్వారా గిరిజనులు ఉన్నత స్థితికి చేరుకోవాలన్నారు. వనవాసి కళ్యాణ ఆశ్రమం ఉపాధ్యక్షుడు ఎం వీవీకే గుప్తా, మాణిక్‌రెడ్డి, హెల్త్ కేర్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టరు సత్యనారాయణ, డీటీడబ్ల్యూ విజయశాంతి, ప్రోగామ్ కన్వీనర్ డాక్టరు ఎల్. మధు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన గాత్ర కచేరీ

కాకినాడ కల్చరల్: సంగీత విద్వాంసురాలు భవ్యహరి గాత్ర కచేరి వీనుల విందుగా సాగింది. సంగీత విద్వత్సభ ఆధ్వర్యంలో స్థానిక సూర్యకళామందిర్‌లో గురువారం ఈమె నాగస్వరాళి రాగంలో గరుడగమన.., మాంజి రాగంలో బ్రోవవమ్మ.. తదితర కీర్తనలు ఆలపించారు. వయోలిన్ బీవీ రాఘవేంద్రరావు, మృదంగం మండపాక రవి, మోర్సింగ్ జి.వెంకటేష్ సంగీత సహకారం అందజేశారు.

మత్స్యకార సామాజిక భవనానికి శంకుస్థాపన



మత్స్యకార సామాజిక భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కురసాల

కాకినాడ రూరల్: కార్పొరేట్ సంస్థలు సామాజిక బాధ్యతగా సీఎస్ఆర్ నిధులతో సేవా కార్యక్రమాలను చేపట్టాలని ఎమ్మెల్యే కురసాల కన్నబాబు కోరారు. మండలంలోని వలసపాకలలో మత్స్యకార సామాజిక భవన నిర్మాణానికి కోరమాండల్ ఇంటర్నేషనల్ సంస్థ సీఎస్సార్ నిధులు రూ.70 లక్షలతో ఎమ్మెల్యే కురసాల కన్నబాబు, జెడ్పీటీసీ కురసాల సత్యనారాయణ గురువారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే కురసాల కోరమాండల్ యాజమాన్యాన్ని అభినందీయమన్నారు. సంస్థ వాకలపూడి యూనిట్ హెడ్ సీహెచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సామాజిక భవనాన్ని రెండు అంతస్తులు రెండు అంతస్తుల్లో నిర్మిస్తామని, 90నుంచి 120 రోజుల్లో నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. జెడ్పీటీసీ రామకృష్ణ, సంస్థ సిబ్బంది రాజా, పద్మనాభం, వంశీ, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు గోపుశెట్టి బాబ్జీ, గీసాల శ్రీను, డీఎల్‌డీఓ నారాయణమూర్తి, పంచాయతీ కార్యదర్శి అహమ్మద్ ఉన్నీషా బీబీ, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ భవనాల ప్రారంభం

కాకినాడ రూరల్: మండలంలోని వలసపాకలలో రూ.20 లక్షలతో నిర్మించిన సచివాలయం 1, రూ.40లక్షలతో నిర్మించిన సచివాలయం 3 భవనాలను గురువారం ఎమ్మెల్యే కురసాల కన్నబాబు ప్రారంభించారు. సుందరయ్య కాలనీలో రూ.10 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. జెడ్పీటీసీ రామకృష్ణ, డీఎల్‌డీఓ నారాయణమూర్తి, పంచాయతీ కార్యదర్శి బీబీ, సీనియర్ నేతలు గోపుశెట్టి బాబ్జీ, గీసాల శ్రీను, జమ్మలమడక నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

గణతంత్రం.. ఘన కీర్తి..

గణతంత్ర దినోత్సవాన్ని గురువారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార సంస్థల్లో త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయత ఔన్నత్యాన్ని విద్యార్థులకు, ప్రజలకు వివరించి దేశభక్తి ఆవశ్యకతను వివరించారు. జాతీయ నేతల త్యాగాలను వివరించి వారి కీర్తి చిరస్మరణీయమని చైతన్యపరిచారు.

కాకినాడ రూరల్: స్థానిక రమణయ్యపేట ఏపీఎస్పీ 3వ బెటాలియన్‌లో ఎస్పీ, బెటాలియన్ ఎఫ్ఏసీ కమాండెంట్ ఎం.రవీంద్రనాథ్‌బాబు ముఖ్యఅతిథిగా జాతీయ జెండాను ఆవిష్కరించి సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఏపీఎస్పీ ఇంగ్లిషు మీడియం స్కూల్ విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. అడిషనల్ కమాండెంట్ భద్రయ్య తదితరులు పాల్గొన్నారు. గత ఏడాది ఉగాదికి ప్రకటించిన ఉత్తమ సేవా పతకాలను ప్రకాష్‌రావు, బొజ్జయ్య, రమణలకు అందజేశారు. కౌడా కార్యాలయంలో జరిగిన వేడుకలో వీసీ సుబ్బారావు జాతీయ జెండా ఎగరవేయగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి గణతంత్ర శుభాకాంక్షలు తెలయజేశారు. సెట్రాజ్ కార్యాలయంలో సీఈఓ సునీత, పొల్యూషన్ బోర్డు కార్యాలయంలో ఈఈ అశోక్, పరిశ్రమల శాఖ కార్యాలయంలో జీఎం అశోక్ జెండాను ఎగరవేశారు. కాకినాడ రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో డీఎల్‌డీఓ నారాయణమూర్తి జాతీయ జెండాను ఎగరవేశారు. సీనియర్ నేత గోపుశెట్టి బాబ్జీ, ఎంపీడీఓ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మురార్జీ, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాలను ఎగురవేశారు.

పోలీస్ అమరవీరుల కుటుంబాలకు ఇళ్ల స్థలాలు

కాకినాడ క్రైం: సంఘ విద్రోహశక్తుల చేతిలో ప్రాణాలు కోల్పోయిన 11 మంది పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులకు ఇళ్ల స్థలాలు మంజూరయ్యాయి. ఆ ఇళ్ల పట్టాలను ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అమరవీరుల కుటుంబసభ్యులకు అందజేశారు. అమరవీరుల కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని విధాల అండగా ఉంటుందని ఎస్పీ హామీ ఇచ్చారు. అదనపు ఎస్పీలు సత్యనారాయణ, శ్రీనివాస్ సహా డీఎస్పీలు అంబికా ప్రసాద్, మురళీకృష్ణారెడ్డి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కోర్టు ఆవరణలో..

కాకినాడ లీగల్: కాకినాడ కోర్టు ఆవరణలో మూడో అదనపు జిల్లా జడ్జి పి.కమలాదేవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆరో అదనపు జిల్లా జడ్జి ఆర్.వి.నిఖిత, పోక్సో ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ఎల్.వెంకటేశ్వరరావు, కాకినాడ వినియోగదారుల కమిషన్-1 అధ్యక్షుడు చెరుకూరి రఘుపతి వసంతకుమార్, న్యాయమూర్తులు,న్యాయశాఖ ఉద్యోగులు, న్యాయవాదులు పాల్గొన్నారు.



న్యాయశాఖ ఉద్యోగుల సంఘం భవనం వద్ద పతాక ఆవిష్కరణ..



కాకినాడ వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న పార్టీ అధ్యక్షురాలు శివప్రసన్న



నగరపాలక సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేస్తున్న కమిషనర్ రమేష్



వేడుకల్లో మాట్లాడుతున్న జిల్లా రిజిస్ట్రార్ రామలక్ష్మి పట్నాయక్

బార్ అసోసియేషన్‌లో..

కాకినాడ బార్ అసోసియేషన్ భవనం వద్ద బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏలూరి సుబ్రహ్మణ్యం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

కాకినాడ న్యాయశాఖ ఉద్యోగుల సంఘం భవనం వద్ద రాజమహేంద్రవరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ బడుగు బాబూ రాజేంద్ర ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. న్యాయశాఖ రాష్ట్ర సంఘం నాయకుడు పి.నాగేశ్వరరావు, న్యాయశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

కాకినాడ వైఎస్సార్ సీపీ కార్యాలయంలో

కాకినాడ సిటీ: స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి ఆదేశాల మేరకు కాకినాడ వైఎస్సార్‌సీపీ సిటీ అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న జెండా వందనం చేశారు. బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పసుపులేటి వెంకటలక్ష్మి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అలాగే కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో 74వ గణతంత్ర దినోత్సవ నగర కమిషనర్ కె రమేష్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఉత్తమ సేవలు అందించిన సుమారు 25 మంది నగరపాలక సంస్థ అధికారులు, ఉద్యోగులకు అవార్డులు అందజేశారు. నగరపాలక సంస్థ అధికారులు సత్యకుమారి, ఎం ఏసుబాబు, కోన శ్రీనివాస్, హరిదాసు, పృథ్వీచరణ్, వెంకటరావు, శిరీష తదితరులు పాల్గొన్నారు.

డీఎస్ఏలో..

నాగమల్లితోట జంక్షన్: కాకినాడ జిల్లా క్రీడామైదానంలో చీఫ్ కోచ్ శ్రీనివాస్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక పోలీస్ పెరడ్ గ్రౌండ్స్‌లో జిల్లా క్రీడామైదానంలో బాస్కెట్‌బాల్‌కోచ్ రుద్ర, జిమ్నాస్టిక్స్ క్రీడాకారిణి యాసిన్, వెయిట్‌లిఫ్టింగ్ కోచ్ సతీష్‌కుమార్ వద్ద శిక్షణ పొందుతున్న ధాత్రి బెస్ట్ అవార్డులను పొందారు. ధాత్రి జాతీయ క్రీడల్లో ఉన్నందువల్ల ఆమె తల్లిదండ్రులు, యాసిన్ తరుపున కోచ్‌సురేష్‌కుమార్‌లు అవార్డులను తీసుకున్నారు.

సత్కళావాహినిలో..

కాకినాడ కల్చరల్: స్థానిక ఎస్ఎఫ్‌సీఎల్ రోడ్డులోని సత్కళావాహిని భక్తిరస సంగీత సంస్థ ఆడిటోరియంలో మంజరి సంగీత కళాశాల విద్యార్థులు దేశభక్తిగీతాలు ఆలపించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి, సంగీత విద్వాంసులు డాక్టర్ ఈవీ కృష్ణమాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

కరపలో గ్రామగ్రామానా..

కరప: స్థానిక పీహెచ్‌సీ ఎదురుగా ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే కురసాల కన్నబాబు నివాళులర్పించి గణతంత్ర వేడుకలను నిర్వహించారు. మండలంలోని గ్రామ,గ్రామాన ప్రభుత్వ కార్యాలయాల్లో, పంచాయతీ కార్యాలయాల్లో, పాఠశాలల్లో జాతీయ జెండాలు ఎగురవేసి, స్వీట్లు పంచిపెట్టారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కర్రె స్వప్న, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ పి.శ్రీనివాసరావు, కరప పోలీసుస్టేషన్‌లో ఏఎస్ఐ జి.ప్రసన్నకుమార్, కరప, వేళంగి పీహెచ్‌సీల వద్ద డాక్టర్ ఆర్.శ్రీనివాస్‌నాయక్, డాక్టర్ ఎంకే సౌజన్య, పశుసంవర్ధకశాఖ సబ్ డివిజన్ కార్యాలయంలో ఏడీ డాక్టర్ సురేష్‌బాబు, గ్రామపంచాయతీల వద్ద కార్యదర్శులతో కల్సి, సర్పంచ్‌లు, జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో హెచ్‌ఎంలు మువ్వన్నెల జెండాను ఎగురవేసి, గౌరవ వందనం చేశారు. మండల విద్యావనరుల కేంద్రం వద్ద ఎంఈఓ కె.బుల్లికృష్ణవేణి జాతీయ జెండాను ఎగురవేసి, గౌరవవందనం చేశారు. ఎంపీడీఓ స్వప్న, తహసీల్దార్ శ్రీనివాసరావులు, ఎంఈఓ కృష్ణవేణి పాల్గొన్నారు. పెనుగుదురు సంధ్య ఫిజియోథెరపీ కళాశాలలో కార్యదర్శి బి.శివశిరీష, డైరెక్టర్ బి.భరత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ క్రాంతిరాజ్‌లు రిపబ్లిక్ డే నిర్వహించారు. వివిధ వేడుకల్లో జెడ్పీటీసీ సభ్యుడు యాళ్ల సుబ్బారావు, ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి, మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు రొక్కాల గణేష్, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు చింతా ఈశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు పెంకే సత్తిబాబు, గోపిశెట్టి బాబ్జీ, సాదే లోహిదాస్‌కుమార్, చిన్నం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. మండల అంబేడ్కర్ యువజనసేవా సంఘం ఆధ్వర్యంలో ఎస్సీ నాయకులు స్థానిక పీహెచ్‌సీ ఎదురుగా ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

జేఎన్‌టీయూకేలో..

బాలాజీచెరువు: జేఎన్‌టీయూకేలో వర్సిటీ వీసీ ప్రొఫెసర్ జీవీఆర్ ప్రసాద్‌రాజు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం సైనిక కుటుంబ సభ్యులను సత్కరించారు. రెక్టార్ రమణ, రిజిస్ట్రార్ సుమలత, డీఏపీ మురళీకృష్ణ, స్పోర్ట్స్ కౌన్సెల్ కార్యదర్శి డాక్టర్ శ్యామ్‌కుమార్ పాల్గొన్నారు.



ఏపీఎస్పీ బెటాలియన్‌లో జెండా వందనం చేస్తున్న బెటాలియన్ కమాండెంట్, ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు



కౌడా కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న వీసీ సుబ్బారావు, చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి



కరపలో అంబేడ్కర్ విగ్రహానికి ఎస్సీ నాయకులు, అధికారులతో ఎమ్మెల్యే కన్నబాబు నివాళులు..

త్వరలో గ్రామాల్లో ఆస్తి రిజిస్ట్రేషన్లు

కాకినాడ లీగల్: ఆస్తులు, పాత రికార్డుల డిజిటలైజేషన్ త్వరలో పూర్తవుతుందని, అవన్నీ ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకురావడం వల్ల ఆస్తులకు భద్రతతో పాటు ఆస్తుల రిజిస్ట్రేషన్లు మరింత సులభతరం కానున్నాయని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ జిల్లా రిజిస్ట్రార్ పి.రామలక్ష్మి పట్నాయక్ అన్నారు. కాకినాడ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద గణతంత్ర దిన వేడుకలో జాతీయ పతాకాన్ని జిల్లా రిజిస్ట్రార్ రామలక్ష్మి పట్నాయక్ ఎగురవేశారు. కొత్తగా అనుమతి వచ్చిన గ్రామ సచివాలయాలతో పాటు కాకినాడలో ప్రీమియం రిజిస్ట్రేషన్ సర్వీస్ సెంటర్ త్వరలో ప్రారంభిస్తామన్నారు. గణతంత్ర దిన వేడుకలో కాకినాడ జాయింట్ సబ్‌రిజిస్ట్రార్-1 టి.ప్రసాదరెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం సూపరింటెండెంట్ వైవీవీ సురేష్, ఉద్యోగులు, దస్తావేజు లేఖర్లు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కోసమే పథకాలు



సిరిగలపల్లిలంకలో లబ్ధిదారుకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే కన్నబాబు

కరప: బడుగ, బలహీన, పేద వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి 32 పథకాలు అమలుచేస్తున్నారని ఎమ్మెల్యే కురసాల కన్నబాబు తెలిపారు. గడప గడపకూ మనప్రభుత్వంలో భాగంగా గురువారం వేములవాడ గ్రామ సచివాలయం పరిధిలోని సిరిగలపల్లి లంక గ్రామంలో సర్పంచ్ కమిడి మంగాదేవి, ఉపసర్పంచ్ చీకట్ల సరోజిని, వైఎస్సార్ సీపీ గ్రామకమిటీ అధ్యక్షుడు విత్తనాల శ్రీను, గ్రామ కార్యదర్శి పి.వీరభద్రరావు, వలంటీర్లు, సచివాలయం సిబ్బంది, అధికారులు, నాయకులతో కలసి ఇంటింటికీ వెళ్లి పథకాలు వివరించారు. ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలన్నదే సీఎం జగన్ సంకల్పమన్నారు. అర్హత ఉండి, ఏపథకం రాకపోయినా గ్రామవలంటీర్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రజాభ్యుదయమే ధ్యేయంగా పనిచేస్తున్న జగన్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కన్నబాబు ముందుకు సాగారు. జెడ్పీటీసీ సభ్యుడు యాళ్ల సుబ్బారావు, ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు చింతా ఈశ్వరరావు, మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు రొక్కాల గణేష్, వైఎస్సార్ సీపీ నాయకులు పెంకే సత్తిబాబు, బండే తాతాజీ, కమిడి శంకర్, అప్పనపల్లి పెద్ద చింతా బుజ్జి, నున్న వీరబాబు, మార్నెళ్ల వెంకటరమణ, నక్కా సత్తిబాబు, రొక్కాల తారకేష్, ఎంపీడీఓ కర్రె స్వప్న, విద్యుత్‌శాఖ ఏఈ సాన ఈశ్వరప్రసాద్, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

ఉత్తమ ప్రదర్శనలకు పురస్కారాలు



మొదటి బహుమతి పొందిన 18 ఆంధ్రా ఎన్‌సీసీ బెటాలియన్



నృత్య ప్రదర్శనలో ప్రథమ బహుమతి పొందిన మునిసిపల్ కార్పొరేషన్ హైస్కూల్ విద్యార్థులు



విద్యా శకటానికి ప్రథమ బహుమతి

కాకినాడ సిటీ: గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలు, అభివృద్ధి శకటాలు, వివిధ శాఖల అధికారులు నిర్వహించిన కవాతులకు అధికారులు బహుమతులు అందజేశారు. ఉత్తమ కవాతుకు ప్రథమ బహుమతిని 18 ఆంధ్రా ఎన్‌సీసీ బెటాలియన్, ద్వితీయ బహుమతిని 6 ఆంధ్రా నావల్, తృతీయ బహుమతిని రెడ్‌క్రాస్ సంస్థలకు కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పీ ఎం రవీంద్రనాథ్‌బాబు అందజేశారు. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన 11 శకటాలు వాటి ప్రగతిని ప్రదర్శించాయి. అన్నవరం సత్యనారాయణస్వామి ఆలయ అభివృద్ధిపై దేవదాయ శాఖ, పోలీస్, డీఆర్‌డీఏ (చేయూత మహిళా మార్టు) నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు, ఉపాధి పథకం (వైఎస్సార్ జలకళ), వ్యవసాయ, అనుబంధ రంగాలు (అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం), పౌరసరఫరాలు, విద్య, కాకినాడ నగరపాలక సంస్థ (స్వచ్ఛ కాకినాడ), వైద్య ఆరోగ్యశాఖ (108, 104 సేవలు), రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవలు, శకటాలు ఆకట్టుకున్నాయి. పోలీసు జాగిలాల ప్రతిభ గణతంత్ర దినోత్సవంలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. విద్యాశాఖ, పౌర సరఫరాలశాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థల శకటాలు ప్రథమ, ద్వితీయ, తృతీయ అవార్డులు కైవసం చేసుకున్నాయి. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు, రక్షణ దళాల అమరవీరుల కుటుంబ సభ్యులకు 15 మందికి ఇళ్ల స్థలాల పట్టాలను కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పీ ఎం రవీంద్రనాథ్‌బాబు, అధికారులు, ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు కనువిందు చేశాయి. సెయింట్ ఆన్స్ ఎయిడెడ్ హైస్కూల్ (కాకినాడ), జెడ్పీ హైస్కూల్ (పండూరు), ఉమా మనోవికాకేంద్రం (రాయుడుపాలెం), సామా పబ్లిక్ స్కూల్, మునిసిపల్ కార్పొరేషన్ హైస్కూల్ (కాకినాడ), భాష్యం ఇంగ్లిష్ మీడియ స్కూల్ (కాకినాడ అశోక్‌నగర్) విద్యార్థులు నృత్య ప్రదర్శనలు సభికులను అలరించాయి. సాంస్కృతిక ప్రదర్శనల్లో ప్రథమ బహుమతిని మునిసిపల్ కార్పొరేషన్ హైస్కూల్ విద్యార్థులకు అందించారు. అలాగే ద్వితీయ బహుమతిని పండూరు జెడ్పీ హైస్కూల్, ఉమామనోవికాస కేంద్రం, సామా పబ్లిక్ స్కూల్, తృతీయ బహుమతిని సెయింట్ ఆన్స్ ఎయిడెడ్ హైస్కూల్, భాష్యం ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థులకు ప్రదానం చేశారు. వివిధ శాఖల స్టాల్స్‌కు సంబంధించి పశుసంవర్ధక శాఖ, మహిళా శిశు సంక్షేమం, ఉద్యాన శాఖలకు, గ్రామీణ నీటి సరఫరా, జిల్లా పరిషత్తు శాఖలకు మొదటి మూడు బహుమతులను కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు, జేసీ ఇలక్కియ అందించారు.

డాక్టర్ చంద్రశేఖర్ సంకురాత్రికి సత్కారం..

సంకురాత్రి ఫౌండేషన్ ద్వారా విశేష సామాజిక సేవలు చేస్తున్న డాక్టర్ చంద్రశేఖర్ సంకురాత్రిని ఎంపీ వంగా గీత, కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలు కురసాల కన్నబాబు, ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి పలువురు జిల్లా అధికారులు సత్కరించారు.

పోలీసు కార్యాలయంలో..

కాకినాడ క్రైం: జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు ఎస్పీ జెండాను ఎగురవేశారు. అనంతరం సిబ్బందికి కలెక్టర్ జారీ చేసిన ప్రశంసా పత్రాలను అందించారు. రంగరాయ వైద్య కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ నరసింహం, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించగా, ఉత్తమ బోధకులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. జీజీహెచ్‌లో సూపరింటెండెంట్ డాక్టర్ హేమలత, సీఎస్ఆర్ఎంవో డాక్టర్ అనిత ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పలువురు సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. డీఎంహెచ్‌వో కార్యాలయ ఆవరణలో డీఎంహెచ్ఓ డాక్టర్ ఎం.శాంతి ప్రభ జెండాను ఆవిష్కరించారు.

వినియోగదారుల కమిషన్ సభ్యులకు పురస్కారాలు..

కాకినాడ లీగల్: వివిధ రంగాల్లో ఉత్తమ సేవలు అందించిన వారిని జిల్లా వినియోగదారుల కమిషన్ అధ్యక్షుడు చెరుకూరి రఘుపతి వసంతకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ముందుగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏఐడబ్ల్యూసీ నగర కార్యదర్శి ఎస్.భానుమతి, జంతు సంరక్షణ సభ్యురాలు టి.ఆనంది, రిపోర్టర్ అండ్ న్యాయవాదులు మంగా వెంకట శివరామకృష్ణ, ఎస్.మురళీమోహన్, ఎం.రాజేష్, పారిశుధ్య కార్మికులు, వివిధ రంగాల్లో ఉన్నవారిని సన్మానించారు. వినియోగదారుల కమిషన్ సభ్యులు చెక్కా సుశీ, చాగంటి నాగేశ్వరరావు , ఎన్జీవో ప్రతినిధులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు..

కరప: మండల పరిధిలో రెవెన్యూశాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉత్తమ సేవాపురస్కారాలు లభించాయి. కరప తహసీల్దార్ పొన్నమండ శ్రీనివాసరావు కాకినాడ పెరేడ్ గ్రౌండ్‌లో గురువారం కలెక్టర్ కృతికాశుక్లా ద్వారా ఉత్తమ పురస్కారం అందుకున్నారు. కరప తహసీల్దార్ కార్యాలయంలో ఎంఆర్ఐ పేపకాయల మాచవ్రావుకు, కరప వీఆర్ఏ నవరపు పాపారావుకు బీఆర్వో సీహెచ్ సత్తిబాబు, ఆర్డీఓ బీవీ రమణ అందజేశారు. తహసీల్దార్ శ్రీనివాసరావుకు 11వ సారి, ఆర్ఐ మాచవ్రావుకు ఐదోసారి ఉత్తమ పురస్కారాలు లభించాయి.



కాకినాడలోని జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో ఉత్తమ సేవకులైన పోలీసులతో ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు



కాకినాడ పెరేడ్ గ్రౌండ్‌లో కలెక్టర్ కృత్తికాశుక్లా నుంచి అవార్డు తీసుకుంటున్న తహసీల్దార్ శ్రీనివాసరావు

సేవాకార్యక్రమాలు అభినందనీయం

కరప: స్థానిక మెరకవీధి రామాలయం వద్ద మాజీ ఎంపీటీసీ ఉడతా అచ్చియ్యమ్మ 20వ వర్ధంతి, ఆమె కుమారుడు చిన సత్యనారాయణ ప్రథమ వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఎమ్మెల్యే కురసాల కన్నబాబు ఆ కుటుంబ సభ్యులు, రైల్వే సీఐ ఉడతా బంగార్రాజు నిర్వహిస్తున్న దుస్తుల పంపిణీ, సేవా కార్యక్రమాలను అభినందించారు. జెడ్పీటీసీ సభ్యుడు యాళ్ల సుబ్బారావు, ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి మాజీ ఎంపీటీసీ అచ్చియ్యమ్మ, చినసత్యనారాయణ చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. 1,500 మంది పేదలకు దుప్పట్లు, చీరలు, లుంగీలు పంపిణీచేశారు. అనంతరం వేములవాడలో పాట్నీడి ప్రకాష్ ఏర్పాటుచేసిన పీపుల్స్ సేవ్ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్‌ను ఎమ్మెల్యే కన్నబాబు ప్రారంభించి దుస్తులను పేదలకు పంపిణీచేశారు. వేళంగిలోని కొప్పిశెట్టివారిపేటలో నిర్మించే దుర్గాదేవి ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు రొక్కాల గణేష్, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు చింతా ఈశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.